క్లుప్తంగా

రూ.5 లక్షల ఆర్థిక సాయం అందజేత



మృతుని భార్యకు రూ.5 లక్షల చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

తాడిమర్రి: మండలంలోని అగ్రహారం గ్రామానికి చెందిన సద్దల ఆదినారాయణ కుటుంబానికి రూ.5లక్షల చెక్కును ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి శనివారం అందజేశారు. ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకునిగా పని చేస్తున్న సద్దల ఆదినారాయణ ఆరు నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. ఎమ్మెల్యే కృషితో మృతుని కుటుంబానికి ప్రభుత్వం నుంచి రూ.5 లక్షలు మంజూరైంది. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం మృతుని భార్య సద్దల కవితకు ఎమ్మెల్యే చెక్కు అందించారు. ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు పొరాళ్ల సావిత్రి, సింగిల్‌విండో అధ్యక్షులు వైటీ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీఓ విజయలక్ష్మీ పాల్గొన్నారు.

భార్య అదృశ్యమైందని ఫిర్యాదు

కదిరి అర్బన్: తన భార్య క్రిష్ణవేణి కనిపించడం లేదని సున్నపుగుట్టతండాకు చెందిన చలపతి అనే వ్యక్తి శనివారం రూరల్ మండల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. మూడు రోజుల క్రితం ఇంటినుంచి వెళ్లిపోయినట్లు ఆ ఫిర్యాదులో పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు.

వ్యాయామ ఉపాధ్యాయురాలికి సన్మానం



సుహాసినిబాయిని సన్మానించిన దృశ్యం

ఎన్‌పీకుంట: ఢిల్లీలో జరిగిన జాతీయ స్థాయి మహిళా కబడ్డీ పోటీల్లో టీ.ఎస్.పల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయిని సుహాసిని బాయి ఆంధ్ర జట్టు తరఫున ఆడి ప్రతిభ చాటింది. దీంతో వైఎస్సార్‌టీఎఫ్ నాయకులు గంగాధర్‌రెడ్డి తదితరులు ఆమెను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి సుహాసినిబాయికి ఫోన్ చేసి అభినందించారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంద్రప్రసాద్, వేమాజయ ప్రతాప్, ఆంజినేయులునాయక్, సురేంద్ర, శంకర్‌రెడ్డి, జయకుమార్ పాల్గొన్నారు.

ఘనంగా ఉరుసు

కొత్తచెరువు: కనిసెట్టి గ్రామంలో కొలువైన మహబూబ్ సుభాని ఉరుసు మహోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి పాల్గొని స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హిందూ, ముస్లిం ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ప్రార్థనలు చేశారు.

రోడ్డు పనుల అడ్డగింతపై ఫిర్యాదు

తనకల్లు: కొందరు వ్యక్తులు రోడ్డు పనులను అడ్డుకుంటున్నారని పోమేనాయక్‌తండాకు చెందిన గిరిజనులు శనివారం ఎస్‌ఐ రాజశేఖర్‌కు ఫిర్యాదు చేశారు. తండా వాసులు మాట్లాడుతూ గేమేనాయక్ తండా నుంచి పోమేనాయక్‌తండాకు వరకు మట్టి రోడ్డు నిర్మిస్తుండగా కొందరు ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటున్నారని ఫిర్యాదు చేశారు.

వేపకుంట రాజన్నకు ఎమ్మెల్యే పరామర్శ



వేపకుంట రాజన్నను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

కనగానపల్లి: వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత వేపకుంట రాజన్నను ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి శనివారం పరామర్శించారు. తల్లిమడుగుల గ్రామానికి చేరుకొని ప్రమీలమ్మ భౌతికకాయానికి ఎమ్మెల్యే నివాళులర్పించారు. అనంతరం రాజన్న, అతని కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ఓదార్చారు. జెడ్పీటీసీ సభ్యుడు మారుతీప్రసాద్, వైస్ ఎంపీపీ నరసింహారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమరనాథరెడ్డి, డైరెక్టర్ ప్రభాకర్, నాయకులు పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శం



కొత్తచెరువులో వాల్మీకి మహర్షి జయంతిలో పాల్గొన్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి



కదిరిటౌన్: వాల్మీకి విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి



ధర్మవరంలో వాల్మీకి విగ్రహానికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

- ఎమ్మెల్యేలు దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, పీవీ సిద్దారెడ్డి , కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

కొత్తచెరువు: మొదటి ఇతిహాస కావ్యంగా పరిగణించే రామాయణాన్ని లోకానికి అందించిన ఆదికవి వాల్మీకి మహర్షి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను పురస్కరించుకొని శనివారం కొత్తచెరువులో వాల్మీకి విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వాల్మీకి సమాజ ప్రజలు ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రచించిన రామాయణ కావ్యం ప్రజలను సన్మార్గంలో నడిపిస్తుందని, ఎంతో మానవతా విలువలను పెంపొందిస్తుందన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షుడు గంగాధర్, జెడ్పీటీసీ గంగాదేవి, రెడ్డప్పరెడ్డి, పుట్టపర్తి ఎంపీపీ రమణారెడ్డి, సర్పంచ్ రాధ, వాల్మీకి సంఘం నాయకులు పేయింటర్ కేశవ, పాదయాత్ర శంకర్, యల్లప్ప, ఆవుల అశోక్, ఆవుల రాము, కిష్టప్ప, శ్యాంపురం ఆంజనేయులు, శ్రీరాములు, మారుతి, ప్రభావతమ్మ, మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు మురళీ, పూజారీ నారాయణస్వామి, టి.కేశవ, సాయి, మోహన్, మండల ఉపాధ్యక్షులు గంగరాజు, వడ్డె సరళ, టౌన్ కన్వీనర్ భాస్కర్, సోమశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్: కుటాగుళ్లలో వాల్మీకి విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వాల్మీకి సమాజానికి చరిత్రలో ఎన్నడు లేని విధంగా రాజకీయ ప్రాధాన్యత కల్పించారన్నారు. అనంతరం రథంలో వాల్మీకి మహర్షి చిత్రపటం ఉంచి ఊరేగింపు నిర్వహిచారు.

ధర్మవరం: ధర్మవరం పట్టణంలో శనివారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, బోయ కులస్థులతో కలిసి ప్రభుత్వ ఆసుపత్రి ఎదుటనున్న వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి బోయవీధిలోనున్న వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వాల్మీకుల సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కౌన్సిలర్లు, వాల్మీకులు తదితరులు పాల్గొన్నారు.

గాండ్లపెంట: బస్టాండు సమీపంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎస్‌ఐ వెంకటనారాయణ, వాల్మీకి సంఘం జిల్లా నాయకులు ఆనంద్, శివప్రసాద్ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. జయరాములు, సాంబ, శ్రీనివాసులు, నవీన్ వీరాంజనేయులు పాల్గొన్నారు.

బత్తలపల్లి: బత్తలపల్లిలోని నాలుగు రోడ్ల కూడలిలో వాల్మీకి యువసేన ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈదుల ముష్టూరు, అప్పరాచెరువు గ్రామాల్లో వాల్మీకి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పుట్టపర్తిఅర్బన్: పుట్టపర్తి మండలం కొట్లపల్లిలో వాల్మీకి విగ్రహానికి వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కేశప్ప నివాళులర్పించారు. పార్టీ మాజీ మండల కన్వీనర్ గంగాద్రి, మణేంద్ర, వెంకటేషు పాల్గొన్నారు.

తాడిమర్రి: మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో వాల్మీకి చిత్రపటాన్ని ఊరేగించారు. తొలుత వీరభద్రయ్యస్వామి ఆలయంలో మహర్షి వాల్మీకి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. చింతకాయల కిష్టప్ప, కొండారుపల్లి విశ్వనాథ్, తలారి వెంకటేష్, చింతకాయల రెడ్డెప్ప, తలారి ఓబిలేసు, దాసరి రమణ పాల్గొన్నారు.

ముదిగుబ్బ: మండల కేంద్రంలో శనివారం వాల్మీకి జయంతి వేడుకలను వాల్మీకి సముదాయ ప్రజలు ఘనంగా నిర్వహించారు. క్రిష్టయ్య, చంద్ర, శివశంకర్, శివమ్మ, రామక్రిష్ణ, బాలచంద్ర, ఆది, పవన్‌కుమార, హరి రాము పాల్గొన్నారు.

ధర్మవరం రూరల్: ఏలుకుంట్ల, పోతుకుంట,దర్శనమల, గొట్లూరు తదితర గ్రామాలలో శనివారం మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను వాల్మీకి ప్రజలు ఘనంగా నిర్వహించారు.

నల్లచెరువు: కె.పూలకుంటలో వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఊరేగించారు.

పుట్టపర్తి టౌన్: బుక్కపట్నం మండలం కొత్తకోట, క్రిష్టాపురం గ్రామాలలో వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకులతో పాటు వాల్మీకి ప్రజలు వాల్మీకి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఎంపీటీసీ కేశవనాయుడు, సర్పంచ్ హుస్సేన్, సచివాలయాల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

చెన్నేకొత్తపల్లి: వెల్దుర్తిలో మహిళలు జ్యోతులు, బోనాలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం వాల్మీకి మహర్షి విగ్రహం వద్ద సమర్పించారు.

రామగిరి: పేరూరులో మహిళలు బోనాలతో ఊరేగింపుగా వచ్చి స్వామివారికి సమర్పించారు.



కదిరిటౌన్: రథాన్ని లాగుతున్న వాల్మీకి సంఘం నాయకులు



గాండ్లపెంటలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



బత్తలపల్లి కూడలిలో వాల్మీకి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వాల్మీకులు

కే-6 వేరుశనగ రైతులకు వరం



కదిరి వేరుశన పరిశోధనా కేంద్రంలో జాతీయ వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం

కదిరి: బెట్టను తట్టుకుని అధిక దిగుబడినిచ్చే కే-6 రకం వేరుశనగ రైతులకు వరంలాంటిదని జాతీయ వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం కొనియాడింది. డా.నటరాజ (గుజరాత్), డా.రాజన్న(కర్ణాటక), డా.తిరువరసన్(తమిళనాడు), డా.మహాలింగం(తమిళనాడు) తదితర శాస్త్రవేత్తల బృందం శనివారం కదిరి వేరుశనగ పరిశోధనా కేంద్రాన్ని సందర్శించింది. వీరికి స్థానిక పరిశోధనా కేంద్రం ప్రధాన వ్యవసాయ శాస్త్రవేత్త డా.సంపత్‌కుమార్ ఇక్కడి వేరుశనగ పరిశోధనలను వివరించారు. కదిరి వేరుశనగ రకాలు దేశవ్యాప్తంగా సాగులో ఉన్నాయని వారికి తెలియజేశారు. ముఖ్యంగా కే-6, కదిరి లేపాక్షి వంటి బెట్టను తట్టుకునే రకాలపై వారు ఆసక్తి చూపారు. నూతన రకాల విత్తనోత్పత్తిపై అనుమానాలు నివృత్తి చేసుకున్నారు. నానో యూరియా, నానో జింక్, నానో క్యాల్షియం వంటి ఎరువుల వాడకంపై జరుగుతున్న పరిశోధనల గురించి ఆరా తీశారు. వేరుశనగలో కలుపు నివారణకు ఎలాంటి మందులు వాడుతున్నారో అడిగి తెలుసుకున్నారు. రైతులకు తక్కువ ఖర్చుతో లభించే ఎరువులు, కలుపు మందులపై శాస్త్రవేత్త డా.సంపత్‌కుమార్ వారికి వివరించారు. రైతులు అధికారుల సూచనలు, సలహాలు పాటిస్తే ఉత్తమ దిగుబడులు సాధించవచ్చన్నారు. స్థానిక వ్యవసాయ శాస్త్రవేత్తలు డా.రాజేష్, డా.వెంకటరమణ, డా.వేమన తదితరులున్నారు.

జగనన్నకు మరోమారు పట్టం కట్టండి

- ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి



సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

కొత్తచెరువు: కులమతాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తూ సీఎం వైఎస్ జగనన్న దేశానికే ఆదర్శంగా నిలిచారని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన కొత్తచెరువులోని పెద్దమసీదు కాలనీలోని 1,2 వార్డులలో శనివారం జరిగిన గడప గడపకూ మనప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు జరిగిన లబ్ధిని వివరించారు. సమస్యలపై ఆరా తీశారు. మైనారిటీ, హిందూ, క్రిష్టియన్లకు జగనన్న కాలనీల్లో ప్రార్థనా స్థలాలు కేటాయించాలని తహసీల్దార్‌కు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం కూడా చేయలేని విధంగా మైనారిటీలు, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు జగనన్న పెద్దపీట వేసి సామాజిక న్యాయం కల్పించారన్నారు. టీడీపీ హయాంలో పాలకులు సంక్షేమ పథకాలు, ఇళ్ల పట్టాలు అమ్ముకున్నారన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక అర్హులందరికీ సంక్షేమ పథకాలను వారి ఇంటి వద్దకే అందుతున్నాయన్నారు. జగనన్న సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకెళ్తోందన్నారు. 2024 ఎన్నికల్లో మరోమారు సీఎంగా జగనన్నను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, జెడ్పీటీసీ గంగాదేవి, సర్పంచ్ రాధ, ఉపాధ్యక్షురాలు వడ్డె సరళ, తహసీల్దార్ రామంజినేయరెడ్డి, ఎంపీడీఓ బారాన్ సాహెబ్, రెడ్డప్పరెడ్డి, మటన్ శంకర్, నాగరాజు, పుట్టపర్తి ఎంపీపీ రమణారెడ్డి, దర్గా కమిటీ మేనేజర్ అతావుర్ రహిమాన్, జిల్లా వక్ఫ్ బోర్డు ఉపాధ్యక్షుడు షాన్‌షేట్, దాల్‌మిల్ సూరి, మండల ఉపాధ్యక్షుడు అజీజ్, ఎంపీటీసీ రఫి, అయూబ్, జిల్లా ట్రేడ్ యునియన్ అధ్యక్షుడు అంగడి సోమశేఖర్‌రెడ్డి, పేయింటర్ కేశవ, టౌన్ కన్వీనర్ వడ్డెభాస్కర్, అంగడి సత్తి, యూత్ కన్వీనర్ ఆవుల అశోక్, వడ్డె పాపన్న, సుబ్బారావు, సింగిల్ విండో అధ్యక్షుడు నాగభూషణ, డీలర్లు శీన, బాబు, పిండిమిషన్ బాబా, వెంకటరాముడు, ఆవుల రాము, యల్లప్ప పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

తాడిమర్రి: సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి అధికారులు, ప్రజా ప్రతినిధులకు సూచించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన శనివారం జరిగిన మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.నాలుగున్నరేళ్లలో అర్హత ఉన్నవారందరికి వైఎస్సార్ పింఛన్ కానుక, వైఎస్సార్ చేయూత, జగనన్న చేనేత నేస్తం, జగనన్న తోడు, జగనన్న విద్యాదీవెన, జగనన్న వసతి దీవెన, జగనన్న ఆరోగ్య సురక్ష పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. కోట్లాది రూపాయలతో 9 గ్రామ సచివాలయాలు, 9 వైఎస్సార్ విలేజ్ క్లీనిక్‌లు, ఆరు రైతు భరోసా కేంద్రాలు, నాడు-నేడుద్వారా 36 ప్రభుత్వ పాఠశాలలు, కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయంలో అదనపు గదుల నిర్మాణం, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టినట్లు ఆయన వివరించారు. తాడిమర్రి మీదుగా రూ.7 కోట్లతో మాల్యవంతం-పార్నపల్లి రహదారి నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. నిరుద్యోగ యువకుల కోసం అదాని గ్రూప్ కంపెనీ ద్వారా పెద్దకోట్ల వద్ద రూ.2,400 కోట్లతో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో తాగు నీటి సమస్య తలెత్తకుండా రూ.17 కోట్ల నిధులు అందుబాటులో ఉన్నాయన్నారు. సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులతో మాట్లాడి తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆయన ఎంపీడీఓ, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈలకు ఆదేశించారు. నవంబర్ 4న ధర్మవరంలో జగననున్న సామాజిక సంకల్పయాత్రను విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ నేతలకు సూచించారు. ఎంపీడీఓ విజయలక్ష్మీ, డీటీ భాస్కర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు పొరాళ్ల సావిత్రి, సింగిల్‌విండో అధ్యక్షుడు వైటీ చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు బీసాని లింగమ్మ, యర్రగంగు కృష్ణమనాయుడు, కో ఆప్షన్ సభ్యులు బాబాఫక్రొద్దీన్ పాల్గొన్నారు.

ప్రతి వార్డులోనూ అభివృద్ధి పనులు

ధర్మవరం: వార్డుల్లో అభివృద్ధి కార్యక్రమాలను విస్తరింపచేయాలని, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కరించేలా చొరవ చూపాలని కౌన్సిలర్లు, అధికారులకు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సూచించారు. మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పట్టణంలో తాగునీటి కొరత లేకుండా చూడాలని, వీధిదీపాలు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సచివాలయ వ్యవస్థను మరింత పటిష్ట పరచి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. రెవెన్యూ పన్నుల వసూళ్లలో వేగవంతం చేయాలని ఆదేశించారు. మున్సిపాలిటికి రూ.7.80కోట్లు మంజూరయ్యాయని, ఈ నిధులను రోడ్లు, కాలువలు, వీధిదీపాలు తదితర వాటికి వెచ్చించాలని సూచించారు. వైస్ చైర్మన్లు వేముల జయరామిరెడ్డి, షేక్ శంషాద్‌బేగం, కమిషనర్ బండి శేషన్న, ఈఈ సత్యనారాయణ, డీఈ వన్నూరప్ప, మున్సిపల్ మేనేజర్ ఆనంద్‌కుమార్, కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్లు, అధికారులు పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థతో గ్రామ స్వరాజ్యం



భవనాల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు

బత్తలపల్లి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేశారని ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జెడ్పీటీసీ కోటి సుధ అన్నారు. సంజీవపురం గ్రామంలో రూ.20.80 లక్షలతో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్, రూ.22 లక్షలతో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ రైతు భరోసా కేంద్రం, రూ.16 లక్షలతో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ డిజిటల్ గ్రంథాలయ భవనాలను శనివారం ప్రారంభించారు. సర్పంచు కమతం వరలక్ష్మీ, మాజీ ఎంపీపీ గుర్రం వనజ, వైస్ ఎంపీపీ గజ్జల వెంగళరెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ ఈడిగ కాశప్ప, ఎంపీడీఓ సాయిమనోహర్, వైద్యాధికారులు గంగిరెడ్డి, రామకృష్ణ, ఏఓ ఓబిరెడ్డి, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కమతం ఈశ్వరయ్య, జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రాంభూపాల్‌రెడ్డి, మాజీ సర్పంచు సంజీవు, నాయకులు బండి వీరనారప్ప, కమతం శివయ్య, ఈశ్వరయ్య, వెంకటప్ప, బొంతల నారాయణస్వామి, ముదిగ ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

నూతన ఆర్డీఓ రమేష్‌రెడ్డి



ఆర్డీఓ రమేష్‌రెడ్డి

ధర్మవరం అర్బన్: ధర్మవరం డివిజన్ పరిధిలో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించి న్యాయం చేస్తానని నూతన ఆర్డీఓ రమేష్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో శనివారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ ఆర్డీఓగా పనిచేస్తున్న తిప్పేనాయక్‌ను వైఎస్సార్ జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా బదిలీ చేయగా అక్కడ ఉన్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమేష్‌రెడ్డిని ధర్మవరం ఆర్డీఓగా బదిలీ చేశారు. బాధ్యతలు చేపట్టిన ఆర్డీఓ రమేష్‌రెడ్డి మాట్లాడుతూ ధర్మవరం రెవెన్యూ డివిజన్ పరిధిలోని పెండింగ్‌లో నున్న సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. తహసీల్దార్లు కూడా ప్రజల సమస్యలపై నిర్లక్ష్యం వహించకుండా తగు న్యాయం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. డీఏఓ కతిజున్ కుబ్రా, డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మిదేవి, హంపయ్య, డీవైఎస్ఓ గోపాల్, ప్రసాద్ పాల్గొన్నారు.

ముంగిటకే కార్పొరేట్ వైద్య సేవలు

- ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి



ఆరోగ్య సురక్ష కిట్లను అందిస్తున్న ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి

తలుపుల: గ్రామీణ ప్రాంత ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలను సీఎం వైఎస్ జగన్ అందుబాటులోకి తెచ్చారని ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి అన్నారు. మండలంలోని ఉడుములకుర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని వైద్య సేవలపై సంబంధిత వైద్యాధికారులతో ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని రకాల రోగాలకు ఖర్చు లేకుండా వైద్యం అందించాలనే సంకల్పంతో సీఎం వైఎస్ జగన్ ఉన్నారన్నారు. ఎంపీడీఓ కిరణ్‌మోహన్‌రావు, వైద్యాధికారులు మున్వర్‌బాషా, సల్మా, ఎంపీపీ రఫీనాయక్, కన్వీనర్ ఫయాజ్‌అహ్మద్, సర్పంచ్ అనూషా, ఉపసర్పంచ్ మాస్‌క్రిష్టారెడ్డి, సీనియర్ నాయకులు వెంకటపతినాయుడు, బ్రహ్మానందరెడ్డి, దివాన్‌వలి, బీసీ సెల్ రాజు, బయపరెడ్డి, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

కొత్తచెరువు: కొత్తచెరువులోని పంచాయతీ కార్యాలయంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ అశ్వర్థకుమార్, డాక్టర్ సునీల్ రోగులకు వైద్యసేవలు అందించారు.

బత్తలపల్లి: సంజీవపురం విలేజ్ హెల్త్ క్లినిక్ ఆవరణంలో 336 మందికి వైద్యులు గంగిరెడ్డి, రామకృష్ణ, స్పెషలిస్టు డాక్టర్స్ కీర్తి, సమీరారెడ్డి, వాసంతి చికిత్సలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు.

చిరుత సంచారం



పొలంలో సంచరిస్తున్న చిరుత

బత్తలపల్లి: ఓబుళాపురం సమీపంలో శనివారం రాత్రి స్థానికులకు చిరుత కనిపించింది. కియాలో పనిచేస్తున్న గ్రామానికి చెందిన కొందరు యువకులు శుక్రవారం బైక్‌పై వెళ్తుండగా చిరుత కనిపించింది. శనివారం రాత్రి ఆ ప్రాంతానికి వెళ్లి మరోమారు పరిశీలించగా పొలాల్లో సంచరిస్తున్న చిరుత కనిపించింది. దీంతో సెల్‌ఫోన్లలో ఆ దృశ్యాన్ని బంధించి గ్రామస్తులకు సమాచారం ఇచ్చారు. అటవీశాఖ అధికారులు స్పందించి బోను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

పంటకోత ప్రయోగాలు

ధర్మవరం రూరల్: సుబ్బరావుపేట, పోతులనాగేపల్లి గ్రామాల్లో శనివారం వ్యవసాయ శాఖ ఏడీఏ ఆధ్వర్యంలో వేరుశనగ పంటలో పంట కోత ప్రయోగాలు చేపట్టారు. 25 చదరపు మీటర్ల విస్తీర్ణంలో పంట కోత ప్రయోగాలు చేపట్టగా 800 గ్రాముల దిగుబడి వచ్చినట్లు అధికారులు తెలిపారు. వ్యవసాయాధికారి ముస్తఫా, ఏఈఓ అశ్వని, రైతులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సత్యసాయి గిరిప్రదక్షిణ



సత్యసాయి గిరిప్రదక్షిణ నిర్వహిస్తున్న భక్తులు

పుట్టపర్తి రూరల్: పౌర్ణమిని పురస్కరించుకొని సత్యసాయి గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని భక్తులు శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రశాంతి నిలయం తూర్పు గేట్ వద్ద సత్యసాయి గిరిరథానికి ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గోకులం, ఎనుములపల్లి గణేష్ సర్కిల్, ఆర్‌వీజే పెట్రోల్ బంక్, చింతతోపు మీదుగా తిరిగి పట్టణంలో ప్రవేశించి ప్రశాంతి నిలయం తూర్పుగేట్ వద్ద ముగిసింది. గిరిప్రదక్షిణతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది.

సంక్షిప్త సమాచారం

పోస్టుమాస్టర్ అరెస్ట్

నల్లచెరువు: ఖాతాదారుల సొమ్ము దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలపై ఊబిచర్ల పోస్టుమాస్టర్ రవి నాయక్‌ను అరెస్ట్ చేసినట్లు ఎస్‌ఐ లింగన్న తెలిపారు. 2021 సంవత్సరం ఆగస్టునుంచి 2022 అక్టోబర్ 20 వరకూ ఐదు మంది ఖాతాదారుల నుంచి దాదాపు రూ.55వేలు వసూలు చేసి ఆ మొత్తాన్ని వారి పోస్టల్ ఖాతాల్లో జమచేయకుండా స్వంతానికి వినియోగించుకున్నాడని బాధితులు ఫిర్యాదు చేశారు. ఉన్నతాధికారుల ఫిర్యాదుతో శనివారం ఆయన్ను అరెస్ట్ చేసి కదిరి కోర్టులో హాజరు పరచగా రిమాండ్ విధించినట్లు తెలిపారు.

సమన్వయంతో సమస్యల పరిష్కారం

నల్లచెరువు: ప్రజా ప్రతినిధులు,అధికారులు సమన్వయంతో ఉంటేనే గ్రామాల్లో సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంపీపీ రమణారెడ్డి తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం జరిగిన మండల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామ స్థాయిలో పరిష్కారం కాని సమస్యలుంటే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. ఎంపీడీఓ శకుంతల, వైస్ ఎంపీపీ నారాయణస్వామి, మేజర్ పంచాయతీ సర్పంచ్ పంచరత్నమ్మ, సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీనాథ్‌రెడి, ఎస్‌ఐ లింగన్న పాల్గొన్నారు.

బస్సు ఢీకొని ఆర్టీసీ మెకానిక్‌కు గాయాలు

ముదిగుబ్బ: బస్సు ఢీకొని ఆర్టీసీ మెకానిక్ గాయపడ్డాడు. ముదిగుబ్బకు చెందిన మల్లేశ్వరప్ప పుట్టపర్తి ఆర్టీసీ డిపోలో మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. శనివారం కదిరికి బైక్‌లో వెళ్తుండగా మండల పరిధిలోని నాగారెడ్డిపల్లి వద్ద కదిరి నుంచి అనంతపురం వెళ్తున్న కదిరి ఆర్టీసీ డిపో బస్సు ఢీకొంది. దీంతో మల్లేశ్వరప్పకు కాలు విరగడంతో కదిరి ఆస్పత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

గ్రామ కార్యదర్శికి సన్మానం

తాడిమర్రి: పోటీ పరీక్షలు రాసి పోస్టల్ శాఖలో పోస్టల్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఎంపికైన రామాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్‌ను శనివారం ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి, ఎంపీడీఓ విజయలక్ష్మీ సన్మానించారు.

పోలీసు విధులపై అవగాహన

ఎన్‌పీకుంట: పోలీసు విధులు, చట్టాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని పోలీసులు సూచించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శనివారం కేజీబీవీ పాఠశాల విద్యార్థినులకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో పోలీసులు వినియోగించే ఆయుధాలు, పరికరాలపై అవగాహన కల్పించారు.

జగనన్న కాలనీలో నీరు, కరెంటు సదుపాయాలు



ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి స్తంభాలు నాటిన దృశ్యం

కదిరి అర్బన్: ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి ఆదేశాలమేరకు మండల పరిధిలోని సున్నపుగుట్టతండాలోని జగనన్న కాలనీలో శనివారం ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి, స్తంభాలు నాటించారు. తాగునీటి బోరు తవ్వించారు. వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మణికంఠనాయక్, ఎంపీటీసీ అల్లాబకాష్, వెంకటేష్‌నాయక్, రమణానాయక్ పాల్గొన్నారు.